నేటి దినపత్రిక సూర్య 17 వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
గురువారం 18, జనవరి 2024 పేజీలు - 8

## విలేజ్ ఆర్గానిక్ కిచెన్ హోటల్‌ని ప్రారంభించిన మంత్రి



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ సమీపంలో నూకల వెంకటరెడ్డి, నక్కల మాధవరెడ్డిలు నూతనంగా ఏర్పాటు చేసిన "విలేజ్ ఆర్గానిక్ కిచెన్" హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విచ్చేసి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిలతో కలిసి ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోకల దేవదాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటన్ వెంకటేశం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

# చెక్కుల పంపిణీ చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి







**నల్లగొండ జిల్లా బ్యూరో**

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులతో పాటు తులం బంగారం అందజేస్తామని రాష్ట్ర భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. బుధవారం నల్లగొండ ఆర్డీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులతో పాటు తులం బంగారం అందజేసే కార్యక్రమానికి రాబోయే రాష్ట్ర కేబినెట్ మీటింగ్లో నిర్ణయం తీసుకుంటామని ఆయన ప్రకటించారు. ఇకనుండి కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులతో పాటు పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు ఇతర అన్ని పథకాలను అధికారులే పారదర్శకంగా అర్హులను ఎంపిక చేసి అన్ని వర్గాల ప్రజలకు తగు న్యాం చేస్తామని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడానికి స్థలాలను గుర్తిస్తామని ఆయన తెలిపారు. నల్లగొండ నియోజకవర్గంతో పాటు నల్లగొండ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా నా శాయా శక్తుల కృషి చేస్తానన్నారు. నల్లగొండ జిల్లా కలెక్టర్ సూచన మేరకు నల్లగొండ జిల్ల కేంద్రంలో స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంను ఏర్పాటు చేసి యువతను అన్ని రంగాలలో తీర్చిదిద్ది, వారికి ప్రయోజనం జరిగేలా చేస్తామన్నారు. త్వరలోనే టీచర్స్ రిక్రూట్‌మెంట్ ఏర్పాటు చేస్తామన్నారు. అదే విధంగా యూపిఎస్సీ తరహాలో టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేసి గ్రూప్-2 ఎగ్జామ్ ను నిర్వహిస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించాక కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రితో కలిసి పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. అదే విధంగా చెక్కులు అందుకున్న లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారెంటీలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల కోసం ప్రజలు తమ సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే జిల్లా పరిపాలన యంత్రాంగంతో చర్చించి తగు న్యాయం చేస్తామని ఆమె తెలిపారు. నల్లగొండ అసెబ్లీ నియోజకవర్గం పరిధిలో నల్లగొండ, కనగల్, తిప్పర్తి మండలాలకు చెందిన 244 మందికి ఒక్కొక్కరికి ఒక లక్ష 116 రూపాయల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మొత్తం 2 కోట్ల 44 లక్షల 28 వేల 304 రూపాయలకు సంబంధించిన చెక్కులను మంత్రి లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఇందులో బీసీ, ఈబీసీ (153), ఎస్సీ (56), ఎస్టీ(3), మైనార్టీ(66) మంది ఉన్నారు.

## క్రిటికల్ కేర్‌కు శంకుస్థాపన

**నల్లగొండ జిల్లా బ్యూరో**

జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో 23 కోట్ల 75 లక్షల రూ.ల వ్యయంతో నిర్మించనున్న 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ భవనం కు భూమి పూజ చేసిన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి, ఎస్.పి. చందన దీప్తి, రాష్ట్ర వైద్య ఆరోగ్య మౌలిక సదుపాయాల సంస్థ డి. ఈ అజీజ్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజ కుమారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కొండల్ రావు, ఇంచార్జి మున్సిపల్ చైర్మన్ అబ్బగోని రమేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## నల్లగొండను మోడల్‌గా తీర్చిదిద్దుతా

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో సొంతింటి కల సాకారం**

**ఫిబ్రవరిలోనే మోగా డిఎస్సీ నిర్వహిస్తాం**

**యుపిఎస్ సి తరహా విధానాలే టిఎస్‌పిఎస్‌సిలో ఆచరిస్తాం**

**రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**





**నల్లగొండ జిల్లా బ్యూరో**

నల్లగొండ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆర్ అండ్ బి సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. నల్లగొండ ప్రజలు నాపై పెద్ద బాధ్యత పెట్టారని, మరింత బాధ్యత పెంచారని గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ దాసరి హరి చందనతో కలిసి ఆయన శివాజీనగర్ సెంటర్ నుంచి పాన గల్ రోడ్డు వరకు 90 లక్షల రూపాయల ఎన్‌సిఎపి నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులకి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎన్జీ కళాశాల నుంచి రామగిరి వరకు కోటి 30 లక్షల రూపాయల నిధులతో విస్తరిస్తున్న బీటీ రోడ్డు పనులకి శంకుస్థాపన చేశారు. అదే విధంగా పట్టణంలో నూతనంగా నిర్మించిన కూరగాయల మార్కెట్ సెంటర్‌ని పరిశీలించిన మంత్రి చేపట్టాల్సిన మార్పుల గురించి కలెక్టర్ కి పలు సూచనలు చేశారు. తదుపరి ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని 244 మంది లబ్దిదారులకు చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ ప్రజలకు ఏ కష్టం వచ్చినా నా ఇంటి గుమ్మం మీ కోసం తెరిచే ఉంటుందన్నారు. రాబోయే రోజుల్లో నల్లగొండ నలువైపులా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నిరుపేదల సొంతింటి కలను నిజం

మిగతా 2లో

సూర్య



# ప్రభుత్వ బడులలను ఉపాధ్యాయులు బలోపేతం చేయాలి

## - నారాయణరెడ్డి



భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వ ఉపాధ్యాయులు బలోపేతం చేయాలి అని యాదాద్రిభువనగిరి జిల్లా విద్యాశాఖాధికారి నారాయణరెడ్డి అన్నారు. ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను జిల్లా సంఘం ఆధ్యక్షులు బోయ రాములు ఆద్వర్యంలో జిల్లా విధ్యాశాఖ కార్యలయంలో జిల్లా అధికారి నారాయరెడ్డి చేతుల మీదగా ఆవిష్కరించారు.ఆనంతరం అధికారి నారాయణరెడ్డి మాటలాడుతు జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్డుల చదువుల కోసం కృషి చేయాలని కోరారు.అందుకు తాను ఉపాధ్యాయుల సమస్యలపై కృషి చేయుటకు ముందుంటానని తెల్పారు.ఈ క్యాలెండర్ ఆవిష్కరణలో సంఘం రాష్ట్ర ఆధ్యక్షులు కొంపల్లి బిక్షపతి పాల్గోని మాటలాడుతు ఈ ప్రభుత్వంతో సాధ్యమైనంత త్వరగా ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యలపై,పధోన్నతులపై,కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి ,పాత పెన్షన్ విదానాన్ని అమలు చేయుటకు కృషి చేస్తానని తెల్పారు.అలాగే ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయులు హయ్యర్ ఎడ్యూకేషన్ చేయుటకు సంబందించిన జీవో-342ను పూర్తిస్దాయిలో అమలు చేయాలని,జీవో-2 లో ఉన్న అడక్వసి అనే పదాన్ని తొలగించి ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతానని తెల్పారు.ఈ కార్యక్రమములో బహుజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఇటీకాల రవీందర్,ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాములు,ప్రదాన కార్యదర్శి బొల్లెద్దు కరుణాకార్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పాల్వాయి వెంకటయ్య,కృష్ణ,ఆర్గనైజింగ్ సెక్రటరీ బొడ్డు హుస్సెన్, జిల్లా ఉపాధ్యక్షులు నాగేష్,దళిత సంఘాల ఐఖ్య వేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య,ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ,జిల్లా నాయకురాలు లీలావతి,సంజీవ,పవన్ కుమార్ పాల్గోన్నారు.

# గుండాల ప్రభుత్వ పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



గుండాల, మేజర్‌న్యూస్ : మన తెలంగాణ గుండాల మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1986-87 సంవత్సరం గ్రామంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి విద్యార్థులు నేడు పాఠశాలలో కలుసుకొని చదువుకున్న తరగతి గదులు కూర్చున్న ప్రదేశాలు బోధించిన ఉపాధ్యాయుల సమక్షంలో ఆడుతూ పాడుతూ ఘనంగా కార్యక్రమం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మండల విద్యాధికారి గార్లపాటి సోమిరెడ్డి మాట్లాడుతూ ఈ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు క్రమశిక్షణ బోధించిన విధానము అలవర్చుకొని మేము ఆశించిన స్థాయిలో స్థిరపడ్డారని అభినందించారు. పుట్టి పెరిగిన గ్రామం, తల్లి దండ్రులు, ఉపాధ్యాయులను మరవకుండా వారి వారి స్థాయిలో స్థిరపడి ఈ పాఠశాలకు పుట్టి పెరిగిన గ్రామానికి, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. తోటి విద్యార్థులు ఉపాధ్యాయులు నే పక్కనే ఉన్న ఎవరికైనా ఎలాంటి ఆపద ఉన్న నేనున్నానంటూ సేవా భావంతో సహాయం అందించి కాపాడుకోవాల్సిన బాధ్యత మీ అందరిపైన ఉందని అన్నారు. అనంతరం చదువు చెప్పిన ఉపాధ్యాయులను జ్ఞాపిక శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ పూర్వ విద్యార్థుల చే పాఠశాల ముందు దాదాపుగా లక్ష రూపాయలతో అర్చి నిర్మించి ఈ రోజు ప్రారింభించారు. ఈ కార్యక్రమానికి ముందు చనిపోయిన ఉపాధ్యాయులు, విద్యార్థులను స్మరించుకున్నారు. మోతే నర్సిరెడ్డి, ఏ. రామచంద్రయ్య, జువాజి నారాయణ, గజ్జి రాములు, విద్యార్థులు ఎం. సోమయ్య, జి. సోమయ్య, ఎండి సర్వర్, జే యా క స్వామి సోమయ్య, యాకూబలి, పురుషోత్తం రెడ్డిలను స్మరించుకుంటూ ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో అంబటి నరసయ్య, ఆలేటి సంజీవ రెడ్డి, జానకి రాములు, సత్యనారాయణ, నిర్వాహణ కమిటి మండల కౌషల్ నెంబర్ ఎండి షర్జుద్దీన్, అట్ల నర్సిరెడ్డి, బండారి యాదగిరి, బయ్యని చంద్రశేఖర్, దౌపాటి బక్కయ్య, బోయినపల్లి శైలజ, క రుణ, జయప్రద, సువర్ణ, సరస్వతి,స్వర్ణ పాల్గొన్నారు.

# మెగా క్యాలెండర్ ఆవిష్కరణ



కోదాడ, మేజర్ న్యూస్ : ముస్లిం ఎంప్లాయిాస్, గైడర్స్ ఆధ్వర్యంలో ముద్రించిన మెగా క్యాలెండర్‌ను డీఎస్పీ ప్రకాష్ ఆవిష్కరించారు. యూనియన్ నాయకులు జాన్ పాషా, జహీర్ ఖాన్, ఎంఈఓ సలీం షరీఫ్, ముస్లిం ఎంప్లాయిాస్ పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ బ్లాక్ అధ్యక్షులు కూర లక్ష్మయ్య ప్రధమ వర్ధంతి



భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలోని ఎంఎన్ఆర్ గార్డెన్‌లో ఘనంగా మాజీ బ్లాక్ అధ్యక్షులు మరియు మాజీ మున్సిపాల్ కాంగ్రేస్ ఫ్లోర్ లీడర్ కూర లక్ష్మయ్య ప్రధమ వర్ధంతిని పలువురు నాయకులు నిర్వహించారు.ఈ సందర్బంగా కాంగ్రేస్ పార్టీకి చెందిన నాయకులతో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు అయన చిత్ర పటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళ్లులు అర్పించారు. ఈ సందర్బంగా మటలాడుతు కాంగ్రేస్ పార్టీకి ఎనలేని కృషి చేసారని కొనియాడినారు.అయన మృతి కాంగ్రేస్ పార్టీకి తిరనిలోటు అని అన్నారు.ఈ కార్యక్రమములో పిసిసి డెలిగేట్ తంగెళ్లపల్లి రవి కుమార్,మాజీ భువనగిరి నియోజకవర్గ కాంగ్రేస్ ఇంచార్జ్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,భువనగిరి పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు కూర వెంకటేశ్,వివిధ పార్టీలకు చెందిన ఇట్టబోయిన గోపాల్,బీసుకుంట్ల సత్యనారాయణ,కొత్త బాలరాజు,బాలరాజు,తాడూరి నరసింహ,డాకూరి జయకర్ వారి కుటుంబ సభ్యులు పాల్గోన్నారు.

# భువనగిరి మొబైల్ సేల్స్ అండ్ సర్వీసెస్ అసోసియేషన్ ఎన్నిక



భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ : బుదవారం భువనగిరి పట్టణంలో భువనగిరి మొబైల్ సేల్స్ అండ్ సర్వీసెస్ అసోసియేషన్ సమావేశంను నిర్వహించారు. సమావేశం అనంతరం నూతన కమీటిని ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షులుగా బద్దం శ్రీనివాస్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీగా చెన్నోజి వెంకట్ నారాయణ చారి, ఉపాధ్యాక్షులుగా ఎండి ఆరిఫ్, అంకర్ల నరసింహ, కోశాధికారిగా సాల్వేర్ అచ్చుత్, కార్యదర్శులుగా హబీబ్ ఖాన్, రత్న బాలరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బైరపాక సిరిల్, కన్వీనర్ గాజుల కుమార్, ప్రచార కార్యదర్శులుగా ములుగు నాగేందర్, సాయి సన్ని, సలహదారులుగా సామల వెంకటేశ్,బెండ శ్రీకాంత్ ఎన్నికైనారు.

# 2013-14కు చెందిన విద్యార్దుల ఆత్మీయ సమ్మేళనం



భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలోని స్టాన్‌ఫోర్డ్ మహిళ డిగ్రీ కళాశాలకు చెందిన 2013-14కు చెందిన బిజెడ్‌సి విద్యార్దుల ఆత్మీయ సమ్మేళనంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా విద్యార్దులు తమ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటు, ఒకరినోకరు అప్యాయంగా పలకరించుకున్నారు. తమ అభ్యున్నతికి పాటు పడిన అధ్యాపకులను ఈ సందర్బంగా అభినందించుకున్నారు. వారిని ఘనంగా సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమములో అప్పటి ప్రిన్సిపాల్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్, అధ్యాపకులు మాటూరు నాగరాజు, కుంట సాయిరాం, ఏనేగు దాన్‌రెడ్డి, కర్తాల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ జాంగీర్, ఏవో దూసెట్టి పండు విద్యార్దినులు పాల్గోన్నారు.

# నల్లగొండను మోడల్‌గా తీర్చిదిద్దుతా

(మొదటిపేజీ తరువాయి)

చేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో జరిగినట్టు పేపర్ లీక్‌లు లేకుండా యూపీఎస్సీ తరహా విధానాలే టీఎస్పీఎస్సీ గ్రూప్స్ పరీక్షలన్నింట్లో తూచా తప్పకుండా ఆచరిస్తామని స్పష్టం చేశారు. నిరుద్యోగులకి స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. పాత ప్రభుత్వంలో ఎమ్మెల్యేల చుట్టూ తిరిగినట్లు కాంగ్రెస్ ప్రభుత్వంలో తిరగాల్సిన అవసరం లేకుండా నేరుగా లబ్దిదారులకి సంక్షేమ ఫలాల్ని అందిస్తామని చెప్పారు. ఆరోగ్యశ్రీ ని ఇప్పటికే 10 లక్షల రూపాయలకి పెంచామని, మహిళా సోదరిమణులకి ఇప్పటికే ఉచిత బస్ ప్రయాణం ప్రారంభించామని గుర్తు చేశారు. ఆరు గ్యారెంటీలను 100 శాతం అమలు చేస్తామని, క్యాబినెట్ లో నిర్ణయం తీసుకొని కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ ఆర్థిక సహాయంతో పాటు తులం బంగారం పై నిర్ణయం తీసుకుంటామన్నారు. అధికారులు పేదల్ని ఇబ్బంది పెట్టకుండా వారికి అండగా నిలవాలని సూచించారు. నల్లగొండలో బిజీ బిజీగా గడిపారు. అంతకు ముందు నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్ద కాపర్తి వద్ద ఆర్గానిక్ విలేజ్ హోటల్ ని ప్రారంభించారు. అనంతరం నల్లగొండ పట్టణానికి చేరుకున్న మంత్రిని పి ఆర్ టి యూ తెలంగాణ ముద్రించిన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం పండ్ల మార్కెట్ వ్యాపారుల సమస్యలను సావధానంగా విని సమస్యను పరిష్కరించేందుకు నిర్ణయం తీసుకుంటామని వ్యాపారులకి తెలిపారు. ఆర్డీఓ కార్యాలయంలో జిల్లా కలెక్టర్‌తో ప్రత్యేకంగా సమావేశమై జిల్లాలో పెండింగ్, నడుస్తున్న అభివృద్ధి పనుల గురించి పలు సూచనలు చేశారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు, పబ్లిక్ హెల్త్ ఈ ఈ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విక్టరీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత

నడిగూడేం, మేజర్‌న్యూస్ : మండల పరిధి లొని రత్నవరంకు చెందిన మొలుగూరి వెంకన్న,తిరుపమ్మల కుమారుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.కాగా గ్రామానికి చెందిన విక్టరీ ఫౌండేషన్ ఛైర్మన్ గుండు వెంకట్ గౌడ్ 5వేల రూ.ల ఆర్థిక సహాయం మృతుని కుటుంబ సభ్యులకు అందజేసారు.మృతుని చిత్ర పటానికి పూల మాలు వేసి నివాళులు అర్పించారు.ఈకార్యక్రమం లో పండేషన్ కోఆర్డినేటర్ నందిగామ రామారావు,సభ్యులు గుండు సీతారాములు,రవి,ప్రతాప్,మోలుగూరి కోటయ్య,పోచంల్లి నరసింహారావు,బెల్లంకొండ వెంకటేశ్వర్లు,బిజెపీ మండల మహిళా అధ్యక్షురాలు బండారు శోభారాణి, గ్రామస్థులు ఆదిమళ్ళ నరేష్,మొలుగూరి నరసింహారావు, ఆదిమళ్ళ డేవిడ్, వీర గోవిందు, గోపి తదితరులు పాల్గొన్నారు.



# సిఐ శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు



మునగాల, మేజర్‌న్యూస్ : హైద్రాబాద్‌లోని తపచ్చిపుర పోలీస్ స్టేషన్ పరిధి లో సిఐ గా పనిచేస్తున్న ఆకుపాములకు చెందిన శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు ముకుందాపురం ఇందిరా వృద్ధశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సమాజిక కార్యకర్త వేమూరి సత్యనారాయణ, పోలంపల్లి వెంకట్రామయ్య, పోలంపల్లి వెంకటేశ్వర్లు, ఆశ్రమ నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిఎల్ విస్తరణ పనులు నిలిపివేయాలి

### అరూరి శ్రీశైలం

### ప్రజాభిప్రాయ సేకరణ ఆపాలంటూ వినతులు



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం ఎలిమినేడు గ్రామ పరిధిలో ఉన్న ఎంపీఎల్ కంపెనీ విస్తరణ పనులను ఆపాలంటూ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అరూరి శ్రీశైలం అన్నారు. వెలిమినేడు గ్రామ పరిధిలో జనావాసాలకు సమీపంలో ఉన్న ఎంపిఎల్ ఉక్కు పరిశ్రమ నుండి విపరీతమైన వాయు కాలుష్య ము, శబ్ద కాలుష్యము వలన ఇప్పటికే గ్రామ ప్రజలు తీవ్రమైన రోగాల బారిన పడుతున్నారు. నివాస సముదాయం జనావాసాలు 300 మీటర్ల దూరంలో ఉన్న ఈ కంపెనీ దూర ప్రాంతాలకు తరలించకుండ అదే ఫ్యాక్టరీలో ఉక్కు పరిశ్రమ సామర్థ్యం పెంచుటకు పర్యావరణ అనుమతులు కోరుతూ 19వ తేదీ శుక్రవారం ఉదయం11.00 గం.లకు జరిపే ప్రజాభిప్రాయ సేకరణను ఆపాలని లేదంటే గ్రామ ప్రజలు ఐక్యంగా అడ్డుకుంటామని ఇప్పటికే వివిధ స్వచ్ఛంద సంస్థలు, సంఘాలు గ్రామ ప్రజలకు మద్దతు తెలిపాయని తక్షణమే పర్యావరణ అనుమతులు, ప్రజాభిప్రాయ సేకరణ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# జ్యోతిబసు వర్ధంతి సందర్భంగా నివాళులు

చిట్యాల, మేజర్‌న్యూస్ : అవినీతి మచ్చలేని మహా నాయకులు పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి జ్యోతిబసు అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు. చిట్యాల మండలం తాళ్ళవెళ్ళంల గ్రామంలో బుధవారం నాడు కా.జ్యోతి బసు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ 24 సం.ల పాటు సుధీర్ఘ కాలం బెంగాల్ ముఖ్యమంత్రిగా పనిచేసిన సిపిఎం సీనియర్ నాయకులు జ్యోతిబసు ఈ తరం రాజకీయ నాయకులకు ఆదర్శ పాయుడని కొనియాడారు. అనంతరం జరిగిన సిపిఎం గ్రామ శాఖ సమావేశంలో తాళ్ళవెళ్ళంల నూతన కార్యదర్శిగా పామనుగుళ్ళ దశరథను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. నకిరేకంటి రాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు పామనుగుళ్ళ అచ్చాలు, మండల నాయకులు ఐతరాజు నర్సింహా, నాయకులు కట్ట వెంకటేశం, గోపాలు, దొడ్డి యాదయ్య, రవీందర్ పాల్గొన్నారు.



# కుక్కలదాడిలో మృతువాత పడిన నెమలి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి ఆలయ కొండ కింద బస్ స్టేషన్ చెంత బుధవారం కుక్కల దాడిలో నెమలి మృత్యువాత పడింది. ఉదయం 8.30లకు బస్ స్టేషన్ పరిసరాల్లో సంచరిస్తున్న సమయం లో ఈఘటన జరిగింది.ఫారెస్ట్ అధికారులు సమాచారం ఇచ్చి జాతీయపక్షిని మృత్యువాత పడిన నెమలిని అప్పగించిన స్థానికుడు గుజ్జ భాస్కర్. ఫారెస్ట్ అధికారులు, మృత్యు వాత బడిన నెమలికి వైద్య పరీక్షలు పంచనామా జరిపి ఖననం చేస్తామని తెలిపారు. కొండ కింద ఆలయ నూతన బస్ స్టాప్ చెంత కొండ పరిసరాలు ఉండడంతో ఆహారం కోసం నెమలి కిందికి వచ్చినట్లు తెలుస్తోంది. గాయపడి మృత్యు వాత పడిన నెమలిని చూసి స్థానికులు గుర్తించేలోగా నెమలి మృత్యువాత పడింది.

# రోహిత్ వేముల ఒక స్ఫూర్తికెరటం

### కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున

### తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర నాయకులు పందుల సైదులు



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : దేశ అత్యున్నత విశ్వవిద్యాలయంలో వివక్షతలకు ఎదురొడ్డి నిలిచిన అత్యున్నత ఉద్యమ కెరటం రోహిత్ వేముల అని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున,తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర నాయకులు పందుల సైదులు కొనియాడారు.భారత సమాజంలో నెలకొన్న టువంటి అంతరాలు, వివక్షతలే వేముల రోహిత్ ఆత్మహత్యకు కారణమని అంతర్జాతీయ స్థాయిలో పౌర సమాజం వెలుగెత్తి చాటింధన్నారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని స్థానిక అమరవీరుల స్థూపం వద్ద కెవిపిఎస్, విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో వేముల రోహిత్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున,పందుల సైదులు మాట్లాడుతూ వేముల రోహిత్‌ని స్మరించుకోవడం అంటే మనువాదం ని కూకటి వేళ్లతో పెకలించడేమనని వారన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో మతోన్మాదులు సృష్టించిన వివక్షత అసమానతలే వేముల రోహిత్ ఆత్మహత్యకు కారణమయ్యాయని అలాంటి దాన్ని పెంచి పోషిస్తున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన బాధ్యత సభ్య సమాజం పైన ఉందన్నారు. ఉన్నత విశ్వవిద్యాలయాల్లో తిష్టవేసిన అమానుష కులవివక్ష కారణంగా ప్రాణాలొదిలిన రోహిత్ చావుకు కారకులయిన మనువాదులను శిక్షించాలంటూ దేశవ్యాప్తంగా ఉద్యమాలు చెలరేగినా.. నేటికీ రోహిత్‌కు న్యాయం దక్కలేదన్నారు. కేంద్రంలోని మోడీ సర్కార్ కరడుగట్టిన మనువాదుల కనుసన్నల్లో నడుస్తున్నదన్నారు.రోహిత్ దళితుడనే కారనంగానే నానా విదాల కులవివక్షకు గురిచేసి, హింసించి చివరకు ఆత్మహత్యకు పూనుకునేలా చేసిన మనువాదులను రక్షించడానికి పూనుకున్నారన్నారు. రోహిత్ ఆత్మహత్యకు ఒడిగట్టింది తెలంగాణ గడ్డపై కాబట్టి నిష్పక్షపాతంగా విచారణ జరిపి దోషులెవరో తేల్చాల్సిన బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్నదన్నారు.వేముల రోహిత్ కేసులో దోషులను తేల్చాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.యూనివర్సిటీలో అశాంతికి కారకుడైన వీసీ అప్పారావును తొలగించాలంటూ కేంద్రానికి సిఫార్సు చేస్తానంటూ అసెంబ్లీ వేదికగా హామీనిచ్చిన కేసీఆర్ ఆ తర్వాత ఆ హామీని గాలికొదిలేశారు అన్నారు. ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కౌన్సిల్ తన 31వ సమావేశంలో రోహిత్‌కు న్యాయం దక్కేలా చర్యలు తీసుకోవాలంటూ భారత ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించింది. రోహిత్ ఆత్మహత్య దేశవ్యాప్తంగా ఎంతో మంది యువతీ యువకులను తట్టిలేపి... అమానవీయ కుల వ్యవస్థను వదిలించుకునే దిశలో ఉద్యమించేట్టు చేసింది. గతాన్ని మించిన స్థాయిలో నేడు ఐక్యతను, పోరాట పటిమను ప్రదర్శిస్తూ దేశంలోని దళిత, బహుజన, వామపక్ష శ్రేణులు ఉద్యమిస్తున్నాయి. ఈ పరిణామాలన్నీ వేముల రోహిత్ త్యాగం వృధాగా పోలేదన్న సత్యాన్ని నిరూపిస్తున్నాయి.ఈ ఐక్య పోరాటంలో రోహిత్ సజీవుడై వున్నాడని వారన్నారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు,గాదె నర్సింహ్మా,సామాజిక కార్యకర్తలు భట్టు నవీన్, పోతేపాక నవీన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపక నియామకానికి ధరఖాస్తుల ఆహ్వానం

### హుజూర్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మల్గిరెడ్డి భీమార్జున్ రెడ్డి

హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ ః పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న తెలుగు అతిథి అధ్యాపక నియామకానికి నిరుద్యోగుల నుండి ధరాఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు హుజూర్‌నగర్ ప్రభుత్వ డిగ్రి కళాశాల ప్రిన్సిపల్ మల్గిరెడ్డి భీమార్జున్ రెడ్డి తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సంబందిత సబ్జెక్ట్ పిజిలో జనరల్, ఓబిసి అభ్యర్దులకు 55 శాతం, ఎస్సి, ఎస్టి వారికి 50 శాతం మార్కులు కలిగి ఉండాలన్నారు. అలాగే పిహెచ్‌డి, నెట్ స్లెట్ కలిగిన అభ్యర్దులకు ప్రధమ ప్రాధాన్యాత ఉంటుదన్నారు.అభ్యర్దులు ఈ నెల18 నుండి 20 తేది వరకు తమ ధరఖాస్తులను కళాశాలలో స్వయంగా సమర్పించాలని విలేకరులకు తెలిపారు.

# గ్రామ అభివృద్ధి ప్రణాళిక తయారీకీ గ్రామ సభల షెడ్యూల్ విడుదల

నడిగూడేం, మేజర్‌న్యూస్ : గ్రామ అభివృద్ధి ప్రణాళిక తయారీకీ గ్రామ సభల షెడ్యూల్‌ను మండల అభివృద్ధి అధికారి ఎస్,డి ఇమామ్ విడుదల చేసారు.ఈ నెల19న బృందావనపురం, చాకిరాల, ఎక్లాస్కన్ పేట, కేఆర్‌సీపురం, నడిగూడేం, సిరిపురం, శ్రీరంగాపురం, వల్లాపురం, వేణుగోపాళ్ళపురం,ఈ నెల20 నకేసవాపురం కరివిరాల, నారాయణపురం, రత్నవరం, రామాపురం తెల్లబల్లి గ్రామాల్లొ సబలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

### తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్



నూతనకల్, మేజర్‌న్యూస్ : క్రీడలు శారీరక మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడానికి దోహద పడతాయని ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ వాణి శ్రీకాంత్ రాజు అన్నారు. బుధవారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో పెరియార్ క్రికెట్ ఆధ్వర్యంలో 12 రోజులుగా నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి క్రీడోత్స వాలలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు.మొదటి బహుమతి సూర్యాపేట 20 వేలు, ద్వితీయ బహుమతి చిల్పకుంట్ల15 వేలు,తృతీయ బహుమతి నూతనకల్ 10 వేల రూపాయల నగదుతో పాటు సీల్డ్ ను బహుమతిగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడా పోటీలలో గెలుపోటములు సహజమని, నేటి ఓటమితో ఇంకా ఆటను మెరుగుపరుచుకోవాలని,జరిగిన తప్పులను సవరించుకొని మరోసారి గెలుపు కోసం తీవ్ర ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బహుమతుల దాతలు బాణాల సుదర్శన్ రెడ్డి, పంతం లింగయ్య, పిడమర్తి రమేష్, బిక్కి బుచ్చయ్య, సిఐ అంజపల్లి నాగమల్లు, ఆరాధ్య ఫౌండేషన్ నియోజకవర్గ నాయకులు గుగులోతు జైపాల్, క్రీడాకారులు సుధాకర్, విద్యాసాగర్, రమేష్, పర్ష, సునీల్,తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# అలరించిన అన్నమయ్య సంకీర్తనలు



నల్లగొండ అర్బన్‌న్యూస్ ః అన్నమయ్య కళా సమితి నకిరేకల్ వారు నిర్వహిస్తున్న మాసవారీ కార్యక్రమం అన్నమయ్య పద సుమర్చనం-28 వ కార్యక్రమం, కళా సమితి ప్రెసిడెంట్ సుమలత శిష్యులు 4 సంవత్సరాల చిన్నారుల నుండి 14 సంవత్సరాల చిన్నారులు అన్నమయ్య కీర్తనలు న కిరేకల్ ఐశ్వర్య సాయి కళ్యాణ మంటపం, ప్రాంగణంలో బుధవారం ఉదయం ఘనంగా నిర్వహించబడినది. హైదరాబాద్, మెదక్, కరీంనగర్ నుండి వచ్చిన చిరంజీవులు పాడిన కీర్తనలు చక్కని తల్లికి చాంగుభళా, మాధవా కేశవా, తెలిసితే మోక్షము, మరెన్నో కీర్తనలు శ్రోతలను అలరించాయి. ఈ కార్యక్రమంలో ముగ్గురు ప్రముఖ సినీ సంగీత దర్శకులు శ్రీ సాలూరి వాసురావు, స్వర వీణాపాణి, రవివర్మ పోతేదార్, జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్. ఎం.పురుషోత్తమాచార్యులు, ఇద్దరు కవయిత్రులు ఎన్. రోజదేవి, డాక్టర్ కొండపల్లి నిహారిణి, బాబా గుడి చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. చిన్నారులకు జ్ఞాపిక, సర్టిఫికేట్‌లు ప్రధానం చేశారు.

### గ్రామ పంచాయితీ పేర రిజిస్ట్రేషన్ చేసిన భూమిని ఆక్రమించిన

# వెంచర్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ డిమాండ్



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ ః యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయి పల్లి గ్రామ పంచాయితీ పేర రిజిస్ట్రేషన్ చేసిన ఒక ఎకరం 35 గుంటల భూమిని అక్రమంగా గేటు బిగించి చుట్టూ ఫిని షింగ్ చేసుకుని ఆక్రమించుకున్న శ్రీని డెవలపర్స్, యాదాద్రి హిల్స్ వెంచర్ యాజమాన్యం పై పూర్తి స్థాయి విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం నాడు మండల కాంగ్రెస్ పార్టీ కార్య నిర్వహక అధ్యక్షులు, మాజీ సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎరుకల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ భాస్కర్ రావుకు వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీ పేర రిజిస్ట్రేషన్ చేసిన భూమిని వెంచర్ యాజమాన్యం అక్రమంగా, దౌర్జన్యంగా ఆక్రమించి భూమి చుట్టూ ఫినిషింగ్ చేసుకుని గేటు బిగించిన విషయం పై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఆయన వెంట సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యేశాల అశోక్, ధ్యాన బోయిన మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# వేనేపల్లి దీపక్ రావు మృతి బాధాకరం

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





కోదాడ, మేజర్‌న్యూస్ : వేనేపల్లి దీపక్ రావు మృతి బాధాకరమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పట్టణంలో వేనేపల్లి చందర్ రావు నివాసానికి మంత్రి చేరుకొని దీపక్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముత్త వరపు పాండురంగారావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, వంగవీటి రామారావు, వేనేపల్లి వెంకటయ్య, రామినేని శ్రీనివాసరావు, వేనేపల్లి సతీష్, గుండపునేని నాగేశ్వరరావు, అంబడికర్ర శ్రీనివాసరావు, కందుల కోటేశ్వరరావు, షాబుద్దీన్, గందం యాదగిరి, కర్రి సుబ్బారావు, డేగ శ్రీధర్, రజనీకాంత్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే





దేవరకొండ, మేజర్‌న్యూస్ ః దేవరకొండ మండలం శేరిపల్లి, పెద్ద తండా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నేనావత్ బాలునా యక్ ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతికి పాటుపడేది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అని పేర్కొన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు అండగా ఉంటామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రతి పేదవాడికి అందిస్తామని ఇచ్చిన మాటను నిబెట్టుకునేందుకు కాంగ్రెస్ తప్పకుండా అమలు చేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవర కొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, దేవరకొండ ఎంపీపీ జాను యాదవ్, కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ, పిఎసిఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి, సిరాజ్ ఖాన్, కిన్నెర హరికృష్ణ, సర్పంచులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే బాలునాయక్



దేవరకొండ, మేజర్‌న్యూస్ ః దేవరకొండ నియోజకవర్గం కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ జరిగింది. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (మార్కెట్ యార్డ్) లో దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. గోనబోయిన గ్రామానికి చెందిన పులి పద్మ, బద్దెల అంజమ్మ లకు చెక్కులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీరాములు, దేవరకొండ ఎమ్మార్వో సర్పంచ్ల ఫోరం రాష్ట్ర అధ్యక్షురాలు జూలూరు ధనలక్ష్మి, డిండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్ రెడ్డి, వర్కింగ్‌ప్రెసిడెంట్ శ్రీ బద్దెల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి ఉత్తమ వ్యాసరచన అవార్డు అందుకున్న ప్రముఖ జర్నలిస్టు పుట్ట హనుమంత్



భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ ః ఇటివల రాష్ట్ర యువజన సంఘాల రాష్ట్ర సమితి, జిట్టా ఫౌండేషన్ ఆద్వర్యంలో జరిగిన వ్యాసరచన పోటీలలో యాదగిరి గుట్టకు చెందిన ప్రముఖ జర్నలిస్టు పుట్ట హనుమంత్‌కు జిల్లా స్థాయి ఉత్తమ వ్యాసరచన అవార్డును ఉద్యమ నాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డి చేతుల మీదగా అందుకున్నారు. ఈ పోటీలను భువనగిరిలో స్వామి వివేకానంద జయంతి,సంక్రాంతి సంబరాల సందర్బంగా నిర్వహించారు. ఈ సందర్బంగా హనుమంత్ మటలాడుతు తనకు జిల్లా స్థాయి ఉత్తమ బహుమతి రావాడం చాలా సంతోషకరం అని తెల్పారు.

# ఎల్‌వోసి అందజేసిన ఎమ్మెల్యే

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన సుమ లతకు అనారోగ్యం కారణంగా మెదడుకి ఆపరేషన్ చేయాల్సి ఉండటంతో వైద్య ఖర్చుల విషయాన్ని ఎమ్మెల్యే వేముల వీరేశంకి తెలపగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రూ.3లక్షల రూపాయల ఎల్ఓసి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకన్న మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మీ నరసింహ ఉప సర్పంచ్ నూతి సత్య శ్రీ, వెంకటేశం, జడల చిన్న మల్లయ్య, సాగర్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో బుధవారం సుప్రభాతంతో కైంకర్యాలు మొదలై శయనోత్సవముతో ముగిశాయి. ఉదయం బాల భోగం స్వామి వారి అభిషేకము చేశారు. ఉదయం ఏడు గంటలకు దర్శనాలు ప్రారంభమైనాయి. ఉదయం నారసింహ హోమం, నిత్య కళ్యాణం ప్రధానాలయంలో నిర్వహించారు. అనంతరం 12 గంటలకు స్వామివారి నివేదన అనగా ఆరగింపు అనంతరం దర్శనాలు ప్రారంభం సాయంత్రం వేళ స్వామి అమ్మ వారి జోడు సేవ రాత్రి 7 గంటల 30 నిమిషములకు స్వామివారి అమ్మవారికి సహస్రనామార్చన రాత్రి 8:15 నిమిషములకు దర్శనాలు ప్రారంభం రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన రాత్రి 9 గంటల 45 నిమిష ములకు ద్వారబంధన. వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 29,75,560.

## యాదగిరిగుట్టలో తన కారుకు స్వయంగా భారత్ జోడో న్యాయ్ యాత్ర పోస్టర్‌ను అంటిస్తున్న విప్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీతోనే పేద, బలహీనవర్గాలను న్యాయం జరుగుతుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. గురువారం యాదగిరిగుట్ట పట్టణంలోని బీర్ల నిలయంలో తన కారుకు ' భారత్ జోడో న్యాయ్ యాత్ర 'పోస్టర్‌ను ఆయన స్వయంగా అంటించారు. రాహుల్ గాంధీ చేపట్టిన న్యాయ్ యాత్ర రాజ్యాంగ పరిరక్షణకు కోసం కాంగ్రెస్ కృషి చేస్తోందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో గుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్, నాయకులు గుండ్లపల్లి భరత్ గౌడ్, బీరుమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం గురుకులాల్లో దరఖాస్తుకు ఉచిత ఆన్లైన్ సౌకర్యం

కోదాడ, మేజర్‌న్యూస్ : ముస్లిం మైనార్టీ గురుకులాల్లో దరఖాస్తు చేసుకునే వారికి ముస్లిం ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా ఆన్లైన్ సౌకర్యం కల్పిస్తున్నట్లు యూనియన్ నాయకులు షేక్ జాన్ పాషా, ఎండి జహీర్ ఖాన్ తెలిపారు. ఎస్వీ జూనియర్ కళాశాల ప్రక్కన గల కెబి జీరాక్స్‌లో సంప్రదించాలన్నారు. పూర్తి సమాచారం కోసం 99124 20520 నెంబరుకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు.

## దశదిన కర్మకు హాజరై, చిత్రపటానికి నివాళుర్పించిన పిల్లి రామరాజు యాదవ్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : దేవరకొండ నియోజకవర్గం చందంపేట మండలం కంభలపల్లి గ్రామానికి చెందిన ముత్యాల( బాంబుల) ఎల్లమ్మ-సర్వయ్య (సర్పంచ్) మాతృ మూర్తి లక్ష్మమ్మ గారు ఇటువల అనారోగ్యంతో మరణించారు.. వారి దశదిన కర్మకు హాజరై చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన నల్లగొండ నియోజకవర్గం ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఇంచార్జ్ - పిల్లి రామరాజు యాదవ్. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, సీపీఎం రాష్ట్ర నాయకులు నారీ ఐలయ్య,ప్రముఖ పారిశ్రామిక వేత్త ఈదుల్ల ఐలయ్య తదితరులు ఉన్నారు.

## క్రీడలతోనే విద్యార్థులకు శారీరక మానసిక ఉల్లాసం

### ప్రజా సేవకులు బోయ లింగస్వామి తన సొంత ఖర్చులతో విద్యార్థులకు క్రికెట్ సామగ్రి అందజేత



మునుగోడు, మేజర్‌న్యూస్ : క్రీడలతోనే విద్యార్థులకు శారీరక మానసిక ఉల్లాసం కలుగుతాయి అని ప్రజాసేవకులు బోయ లింగస్వామి అన్నారు. బుదవారం మండలంలోని కిస్టాపురం గ్రామంలో తన సొంత ఖర్చులతో గ్రామంలో విద్యను అభ్యసిస్తున్న 3వ తరగతి నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు క్రికెట్ బ్యాట్లు, వికెట్లు బాల్స్ విద్యార్థులకు క్రికెట్ సామగ్రిని అందజేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడికి పోయే పిల్లలు ప్రస్తుత కాలంలో బడి సమయంలో తప్ప మిగిలిన సమయంలో ఇంటి దగ్గర ఉంటూ 70%నుంచి 85%వరకు విద్యార్థులు అందరూ సెల్ ఫోన్లు వాడడం వల్ల విద్యార్థులు మానసికంగా బలహీనతకు గురి అవుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. చదువు పైన కూడా సరైన ఏకాగ్రత సాధించలేక పోతున్నారు అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు క్రీడలలో నైపుణ్యం పెంపొందించుకోవడానికి మరియు మానసికంగా దృఢంగా కావడానికి విద్యార్థులకు తన సొంత ఖర్చులతో క్రీడా సామాగ్రిని అందజేశానన్నారు. క్రీడల ద్వారానే సాధ్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బోయ ప్రజ్జున్న, బోయ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జంతు సంక్షేమ పక్షోత్సవాలను సద్వినియోగం చేసుకోండి

### డాక్టర్ రవి ప్రసాద్

తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : జంతు సంక్షేమ పక్షోత్సవాల ను సద్వినియోగం చేసుకోవాలని సహాయ సంచాలకులు డాక్టర్ రవి ప్రసాద్ అన్నారు. బుధవారం



మండల కేంద్రంలోని ప్రాంతీయ పశు వైద్యశాలలో నిర్వహిస్తున్న జంతు సంక్షేమ పక్షయోత్సవాలలో పాల్గొని మాట్లాడినారు. నేడు అనగా బుధవారం పెంపుడు కుక్కలకు ఉచిత ఆంటీ రేబిస్ వ్యాక్సిన్లను ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమము ఈనెల 31 వరకు ఉంటుందని అందువలన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరినారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎ నరేష్ పశు వైద్యశస్త్ర చికిత్సలు వెలుగు పల్లి, డా, బి మమత పశు వైద్య శస్త్ర చికిత్సకురాలు వెంపటి, టి, సుష్మ పశు వైద్య సహాయకురాలు తుంగతుర్తి, బుచ్చిబాబు ఆఫీస్ సబార్డినేట్ మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## యువకులకు క్రికెట్ కిట్‌ను అందజేసిన మహేందర్ రెడ్డి

### వెల్లంకి ఎంపిటిసి సభ్యులు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని వెల్లంకి గ్రామంలో గ్రామానికి చెందిన యువకులకు, ఎంపిటిసి సభ్యులు తిమ్మాపురం మహేందర్ రెడ్డి క్రికెట్ కిట్‌ను అందజేశారు. ఆనంతరం ఆయన యువకులతో కలిసి క్రికెట్ ఆడుతూ యువకులను ఉత్సాహపరిచారు. ఈకార్యక్రమంలో ఎడ్ల సురేందర్ రెడ్డి, ఉపేంద్ర చారి, బండ్ల హరిష్, ఎడ్ల ప్రశాంత్ రెడ్డి, పోశబోయిన ప్రశాంత్, సాగర్ల సాయి, యువకులు పాల్గొన్నారు.

## పిఏసిఎస్ చైర్మన్‌గా నాగం జయసుధ బాధ్యత స్వీకరణ

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని పిఏసిఎస్ నూతన చైర్మన్‌గా మండల కేంద్రానికి చెందిన నాగం జయసుధ సుధాకర్ రెడ్డిలు బుధవారం బాధ్యతలను స్వీకరించినట్లు సీఈఓ సంపెట వెంకన్న తెలిపారు.గత చైర్మన్ సస్పెండ్ కావడంతో జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు బాధ్యతలను అప్పజెప్పడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా నూతన చైర్మన్ మాట్లాడుతూ తన విధి నిర్వహణ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ సొసైటీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





సూర్య



# జనతా టీవీ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ ః జనతా టీవీ -2024 క్యాలెండర్‌ను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ సంద ర్భం గా ఎమ్మెల్యే కుంభం జనతా టీవీ జర్నలిస్టులకు శూబాకాంక్షలు తెల్పారు. ఈ క్యాలెం డర్ ఆవిష్కరణలో జనతా టీవీ జిల్లా స్టాఫర్ మొహమ్మద్ షానూరు బాబా, సీనియర్ పాత్రికేయులు చిన్నాబత్తిని.మత్యాస్,జర్నలిస్టులు రషీద్,పాషా,భువనగిరి పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు కూర వెంకటేశ్,కాంగ్రేస్ నాయకులు పాల్గోన్నారు.

# సుధా బ్యాంక్ ఖాతాదారులకు మెరుగైన సేవలు

## చైర్మన్ మీలా మహదేవ్, ఎండీ పెద్దిరెడ్డి గణేష్





కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : సుధా బ్యాంక్ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తామని చైర్మన్ మీలా మహదేవ్, ఎండీ పెద్దిరెడ్డి గణేష్ అన్నారు. కోదాడ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఘనంగా ఖాతాదారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. క్రీడా పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. బ్యాంక్ వైస్ చైర్మన్ పొనుగోటి నిర్మల, డైరెక్టర్లు కక్కిరేణి చంద్రశేఖర్, సభ్యులు ఇరుకుళ్ళ చెన్నకేశవరావు, వెంపటి వెంకటరమణ, స్వామి వెంకటేశ్వర్లు, కీతా వెంకటేశ్వర్లు, రావెళ్ల సీతారామయ్య, నాగార్జున, అక్కిరాజు యశ్వంత్, పబ్బా గీత, కె భాగ్యలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

# పందిరి ఫౌండేషన్ సెక్రటరీగా ఇమ్మడి సతీష్ నియాకం



కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : పందిరి ఫౌండేషన్ సెక్రటరీగా ఇమ్మడి సతీష్‌ను నియమించినట్లు ఫౌండేషన్ చైర్మన్ పందిరి నాగిరెడ్డి, గౌరవ సలహాదారు ఎస్ ఎస్ రావు తెలిపారు. ఈ సందర్భంగా సతీష్‌ను ఘనంగా సన్మానించారు. సతీష్ మాట్లాడుతూ అందరి సహకారంతో సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తానన్నారు.

# ఘనంగా జైపాల్ రెడ్డి జయంతి వేడుకలు

నల్లగొండ జిల్లా బ్యూరో



మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ నేత ఎస్. జైపాల్ రెడ్డి 82వ జంయతి సందర్భంగా నెక్లెస్ రోడ్‌లోని స్ఫూర్తి స్థల్ లో జైపాల్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి తెలంగాణ శాసన మండలి గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు కావడంతో జైపాల్ రెడ్డి కృషి ఎంతో ఉందన్నారు. ఆయన కేంద్ర మంత్రిగా ఉండి కూడా తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేశారన్నారు. ఆనాడు ఎంపీలుగా ఉన్న వారందరినీ ఒక్క దారిలో నడిపి తెలంగాణ రాష్ట్రం కోసం ఆయన కృషి చేశారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రానికి హైదరాబాద్ మహా నగరం రాజధానిగా నేడు ఉందని అంటే అది జైపాల్ రెడ్డి శ్రమనే అన్నారు. హైదరాబాద్ మెట్రో రైల్ రావడానికి ప్రధాన కారణం స్వర్గీయ నేత జైపాల్ రెడ్డి అని గుత్తా సుఖేందర్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు, గుత్తా అమిత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తెల్లబల్లి పిఏసిఎస్ ఛైర్మన్‌గా బుర్ర వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరణ



నడిగూడేం, మేజర్ న్యూస్ : తెల్లబల్లి పిఏసిఎస్ ఛైర్మన్‌గా బుర్ర వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరించారు. గత ఏడాది మార్చిలో పాలవర్గం జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించడం లేదని పాలకవర్గాన్ని జిల్లా కోఆపరేటివ్ అధికారి రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసారు.కాగా పాలకవర్గం హైకోర్టు ను ఆశ్రయించడం తో హైకోర్టు డిసివో ఉత్తర్వులు రద్దు చేసింది.దీంతో ఛైర్మన్ బుర్ర వెంకటేశ్వర్లు,11 మంది డైరక్టర్ లు భాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో ప్రత్యేక అధికారి ఇందిర,సిఇఓ ప్రభాకర్ సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారులతో సమీక్ష సమావేశం

## జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



నల్లగొండ జిల్లా బ్యూరో: నల్లగొండ ఆర్.డి.ఓ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి, ఎస్.పి. చందన దీప్తి, మున్సిపల్ అధికారులతో జరిగిన సమీక్షలో జిల్లాలో నిరుద్యోగులకు అందించాల్సిన స్కిల్ డెవలప్మెంట్ కు సంబంధించిన సెంచూరియన్ యూనివర్సిటీ ప్రతినిధులతో జూమ్ మీటింగ్ ద్వారా వారు అందిస్తున్న ట్రైనింగ్ కోర్సుల గురించి తెలుసుకున్నారు. కమర్షియల్ వెహికిల్ మెయింటనెన్స్, మెడికల్ ల్యాబ్ టెక్నిషియన్, హైడ్రాలిక్ మెషిన్ ట్రైనింగ్, అడ్వాన్‌స వుడ్ ఇంజినీరింగ్, అపెరల్ మ్యాన్యాక్చరింగ్, ట్రాన్స్ ఫార్మర్ మ్యాన్ ఫ్యాక్చరింగ్ సిస్టమ్, కేఫ్ కాఫీ డే, వంటి బిజినెస్ మోడల్స్ ట్రైనింగ్ గురించి, ఉపాధి కల్పన గురించి యూనివర్సిటీ ప్రతినిధులను పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. దీంతో పాటు నల్లగొండ పట్టణం క్లాక్ టవర్ వద్ద కళాభారతి నిర్మాణం, అందులో కల్పించాల్సిన సౌకర్యాల కల్పన గురించి కలెక్టర్, ఇంజనీరింగ్ అధికారులకు దిశానిర్దేశం చేసారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు, ఆర్.డి.ఓ మున్సిపల్ ఈ ఈ రాములు తదితరులు పాల్గొన్నారు.

# చిలుక మధుసూదన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రఘుమా రెడ్డి



చిట్యాల, మేజర్‌న్యూస్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత సన్నిహితుడు టిపిసిసి ప్రదాన కార్యదర్శి చిలుక మదుసూదన్ రెడ్డిని వెలిమినేడు పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘురామారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్‌గా ఎన్నికైనందుకు రఘు మారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎంపిఎల్ కంపెనీ విస్తరణ పనులు ఆపివేయాలనీ కలెక్టర్‌కు వినతి



చిట్యాల, మేజర్‌న్యూస్ : జిల్లా కలెక్టర్‌ను కలిసి ఎంపిఎల్ కంపెనీ విస్తరణ నిలిపివేయాలని కోరడం జరిగింది గాలి పొల్యూషన్ ఏక్యూఐ 300 నుంచి 400 మధ్యలో ఉండటంవల్ల ఈ ప్రాంతంలో ప్రజలు, జంతువులు పక్షు జాతులు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. పి.ఎం. రేంజి 2.5 నుంచి 90 మధ్యలో ఉండటం వల్ల దుమ్ము దూళికణాలు మానవ శరీరంలోని ఊపిరితిత్తుల ప్రవేశించి కిడ్నీకి సంబంధించిన వ్యాధులు, చిన్న పిల్లలకి చర్మవ్యాధులు యూరిన్ ఇన్ఫెక్షన్ ఉన్నాయి కావున పిట్టంపల్లి గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నటువంటి ఈ ఎంపీఎల్ కంపెనీని శాశ్వతంగా మూసివేయాలని జిల్లా కలెక్టర్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగరాజు, నెలికంటి నరసింహారెడ్డి, ఏర్పుల శ్రీశైలం, దుర్గం లింగస్వామి, తాటికొండ రాజు, మహేష్ పాల్గొన్నారు.

# నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : మాజీ కౌన్సిలర్ దుబ్బ రూప-అశోక్ సుందర్ ఆధ్వర్యంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నూతన క్యాలెండర్‌ను బుధవారం నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డిలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సూరెడ్డి సరస్వతి, జూలకంటి సైదిరెడ్డి, నల్లగొండ అశోక్ తదితరులు పాల్గొన్నారు.